01ATP13_01ATP13.qxd 13-08-2024 PM 10:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 14 ఆగష్టు 2024 పేజీలు : 04

టిడ్కో ఇళ్లలో అక్రమ లబ్దిదారులను ఏరివేస్తాం..

- అసలైన లబ్దిదారులకు న్యాయం చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- 80 కోట్లు ఖర్చు పెడితే లబ్దిదారులకు 2300 ఇళ్లు అందుతాయి

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో లబ్దిదారులు మారారు తప్ప.. ఒక్క ఇంచ్ పని కూడా జరగలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. నగర శివారులోని చిన్మయ నగర్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను, సంబంధిత అధికారులు టిడిపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మాణాలు ఎక్కడి వరకు జరిగాయి. ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలుసుకున్నారు. అలాగే లబ్దిదారుల జాబితాలో మార్పులపై కూడా ఆరా తీశారు. ఇంకా నిర్మాణాలు ఎంత మేర పెండింగ్‌లో ఉన్నాయన్నది తెలుసుకున్నారు. ఈస ందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. టిడిపి హయాంలో పేదలకు అపార్ట్‌మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. దాదాపు 80 శాతంపైగా టిడిపి హయాంలోనే పనులు జరిగాయన్నారు. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ ఇక ఇంచ్ పని కూడా జరగలేదన్నారు. పైగా లబ్దిదారుల జాబితాలు మార్చి.. వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఇళ్లు కేటాయించారన్నారు. ప్రస్తుతం ఇక్కడ నిర్మాణుషం రాజ్యమేలుతూ.. కట్టిన ఇళ్లు కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. కేవలం 80 కోట్లు ఖర్చు పెడితే 2300 మందికి ఇళ్లు ఇవ్వచ్చన్నారు. దీనిపై వెంటనే గృహ నిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి.. ఇళ్ల నిర్మానాన్ని వేగవంతం చేస్తామని దగ్గుపాటి తెలిపారు. అలాగే అక్రమ లబ్దిదారులను ఏరివేసి.. అసలైన లబ్దిదారులకు ఇళ్లు ఇస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశ్శారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హరి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు రాజారావు,వన్నూరప్ప, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మినరసింహులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కురువ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, టిడిపి నాయకులు నారాయణస్వామి యాదవ్, తమ్మినేని వేణు, కడియాల కొండన్న, నారాయణస్వామి, సంబంధిత అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి పెంపొందించేలా హర్‌ఘర్ తిరంగా

-జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రతి భారతీయునిలో దేశ భక్తి పెంపొందించేలా హర్‌ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి గణేష్ సర్కిల్ వరకు నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, చిన్నారులతో కలసి జాతీయ జెండా చేతబూని హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 9వ తేది నుండి 15వ తేది వరకు వివిధ ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోదుల నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకొని సత్కరించుకోవాల్సి ఉందన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించి హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలను జిల్లాలో ప్రతి మండల కేంద్రాల్లో, గ్రామాల్లో వాడవాడలా జాతీయ సమగ్రతను స్మరించుకునే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా అభివృద్ధి అధికారి ఉదయ్‌భాస్కర్, మండలవిద్యా శాఖ అధికారి ఖలీల్, క్రీడా సాధికార సంస్థ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన తుంగభద్ర డ్యాం గేట్ బిగించే ఏర్పాట్లు

- మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు వెల్లడి

- తుంగభద్ర డ్యాంని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటకలోని హోస్పేట వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్‌ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపి జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, విఐఏఎస్ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాయదుర్గం ఎమ్మెల్యేకాలవ శ్రీనివాసులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా తుంగభద్ర డ్యాంకు సంబంధించి కొట్టుకుపోయిన 19వ నెంబర్ గేట్‌ను పరిశీలించి సంబంధిత అధికారులతో మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భభంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాలుగైదు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే తుంగభద్ర డ్యామ్ గేట్ సిద్ధం చేసే అవకాశం ఉందని, అయితే నష్టం వేల కోట్ల రూపాయలకు వెళుతోందన్నారు. డ్యామ్ గేట్ నీటి ప్రవాహం ఉండగానే దించాలా, నీటి ప్రవాహం ఆగిన తర్వాత దించాలా అనే టెక్నికల్ సంస్థలు ఉన్నాయని, దానిమీద నిపుణులు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఇందులో రాజకీయంగా ఎలాంటి జోక్యం ఉండదన్నారు. వాల్ల నమ్మకాన్ని, ధైర్యాన్ని, సిడబ్ల్యూసి గైడ్‌లైన్స్‌ను బట్టి ఏ స్థాయిలో గేటు దించాలి, ఏళ్లు వరకు ప్రవాహం కొనసాగుతున్నప్పుడే ప్రయత్నం చేయాల్సి ఉంది. ఇవాళ తుంగభద్ర డ్యామ్‌లో ఏం జరుగుతోందని అనంతపురం, కర్నూలు, జిల్లాలు, కర్ణాటకతోపాటు దేశం మొత్తం ఇరిగేషన్ నిపుణులు చూస్తున్నారన్నారు. ఇలాంటి విచిత్రమైన పరిస్థితి ఇంతకు ముందు ఉత్పన్నం కాలేదని, గేటుని ఎలా దించాలో దేశంలోని ఇంజినీర్లు అంతా మన ఇంజినీర్లను సంప్రదిస్తు న్నారని, వారి నైపుణ్యాలను తీసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఇద్దరు కూడా గేట్ బిగించేందుకు కట్టుబడి ఉన్నారన్నారు. నిపుణులు ఏం చెప్పినా దానికి సహకరించేందుకు ఆంధ్ర, కర్ణాటక రెండు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. సాధ్యమైనంత త్వరగా గేట్లను బిగించే నమ్మకం ఇంజినీర్లతో ఈరోజు సమీక్ష నిర్వహించుకున్న తర్వాత కలిగిందని, మనమంతా ఈ పరిస్థితి నుంచి త్వరగా బయటపడదామనే ఆశతో

డ్యామ్‌ను పరిశీలిస్తున్న ఆంధ్ర, కర్ణాటక మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

ముందుకు పోదాం అన్నారు. గేటు బిగించేందుకు అవసరమైన మెటీరియల్ మ ంగళవారం నుంచి రావడం మొదలైందన్నారు. బోర్డు ఏ నిర్ణయం తీసుకున్నా సపోర్టు చేయమని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రిటైర్డ్ అధికారి కన్నయ్యనాయుడు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారన్నారు. మూడు సంస్థలకు గేట్లు నిర్మాణం బాధ్యతలు అప్పగించామన్నారు. అత్యంత పురాతన డ్యాం.. రాతి కట్టడం ఎంతో నైపుణ్యత ఉండాలని, నీళ్లు అత్యంత వేగంగా పోతున్నాయని, టెక్నికల్‌గా చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. అత్యంత ప్రాధాన్యతతో పనులు చేస్తున్నామన్నారు. కర్ణాటక, ఏపి ప్రభుత్వాలు కలిసి ఎఫర్ట్స్ పెడుతున్నామని, సందర్శకులకు అనుమతి లేదన్నారు.

5 గేట్లను ఏకకాలంలో ఏర్పాటుకు చర్యలు చేపట్టాం

ఈ సందర్భంగా ఏపి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. లక్ష క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సమస్యతో విలువైన సాగు, తాగునీటిని కోల్పోతున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు గేట్లు ఏర్పాటులో కీలకమైన కన్నయ్యనాయుడు నేతృత్వంలో సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కొట్టుకుపోయిన 19వ గేటు వద్ద 5 గేట్లను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు.వరద ఉన్నపుపడు స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేయడం ఛాలెంజ్‌గా ఉందని, ఇది కష్టతరమైన పని అని అన్నారు. డ్యాం కెపాసిటీ 1633 అడుగులు కాగా, 1613 అడుగులకు నీరు తగ్గిస్తే గేటు బిగించేందుకు సులభం అవుతుందని, అయితే 100 టీఎంసీల నుంచి 40 టీఎంసీలకు నీటి కెపాసిటీ పడిపోతుందని, భవిష్యత్తులో ఖరీఫ్‌కి కూడా నీరందని, తాగునీటి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. డ్యాం వద్ద 1625 అడుగులు నీరు ఉండగానే గేట్లు అమర్చే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. రేపు ఉదయానికి గేట్లు వస్తాయనే నమ్మకం ఉందన్నారు. 1625 అడుగులు వద్ద గేట్లు బిగించగలిగితే మరో 50 టీఎంసీలు ఆదాయ చేసుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఒక్క నీటి బొట్టు వృథా కాకూడదని ఆలోచన చేస్తున్నారన్నారు. యుద్ధప్రాతిపదికన గేటు బిగించే ఏర్పాట్లు చేస్తున్నామని, ఆ ప్రయత్నం నెరవేరాలని కోరుకుంటున్నామన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యేకాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోవడం గత పాలకుల నిర్లక్ష్యమన్నారు.

డ్యాంను పరిశీలించిన ఏపి, కర్ణాటక నేతలు

కర్ణాటకలోని హోస్పేట వద్ద మంగళవారం మధ్యాహ్నం తుంగభద్ర డ్యామ్‌ని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య పరిశీలించారు. కర్ణాటక రాష్ట్ర ముక్యమంత్రితోపాటు డ్యామ్‌ని పరిశీలించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపి జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు, కర్ణాటక చిన్న నీటి పారుదల శాఖ మంత్రి భోజరాజు, మంత్రి శివరాజ్ తంగడిగే, అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సంబంధిత అధికారులు, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యామ్‌ను పరిశీలించిన సిపిఐ బృందం

- యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని జల వనరుల శాఖ మంత్రికి సిపిఐ విజ్ఞప్తి

జల వనరుల శాఖ మంత్రిని కలిసిన సిపిఐ బృందం

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

తుంగభద్ర రిజర్వాయర్‌కు చెందిన 19వ గేటు శనివారం అర్ధరాత్రి కొట్టుకుపోయి నీరు వృధాగా నదిలో కలిసిపోతుంది. ఈ ప్రాంతాన్ని మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వద్ద సభ్యులు డి.జగదీష్, అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యామ్ బోర్డు నిర్లక్ష్యం కారణంగా డ్యామ్ పరిధిలో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో 11 లక్షల ఎకరాలలో సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు 65 శాతం కర్ణాటక రాష్ట్రానికి 35శాతం భాగస్వామిగా ఉన్న తుంగభద్ర డ్యాం నిర్వహణ లోపం వల్ల ప్రమాదం జరిగిందన్నారు. గత పాలకులు కేసిఆర్ జగన్ మోడీ ప్రాజెక్టులు నిర్వాహణకు సంబంధించి ఎలాంటి బాధ్యత తీసుకోలేదన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితమే డ్యాం యొక్క గేట్లకు భద్రత లేదని నిపుణులు పలు మార్లు హెచ్చరించినప్పటికీ బోర్డు యాజమాన్యం కానీ సిడబ్ల్యూసి కానీ స్పందించిన పాపన పోలేదన్నారు. నిత్యం కరువు కాటకాలు గురవుతున్న అనంతపురం కర్నూలు, జిల్లాల రైతులకు తుంగభద్ర డ్యాం జీవనాడుగా ఉంటూ వస్తుందన్నారు. ఈ సంవత్సరం జూన్, జులైలో మంచి వర్షాలు రావడంతో తుంగభద్ర డాంకు భారీగా వరకు నీరు వచ్చి చేరిందని దీని వల్ల పెద్ద ఎత్తున ఆయకట్టురైతులు నారులు పోసుకొని సాగునీటి కోసం ఎదురు చూస్తున్న తరుణంలో దురదృష్టకరంగా గేటు కొట్టుకుపోయి దాదాపు 60 టీఎంసీల నీరు వృథాగా పోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. ఒకవైపు వర్షాలు రాక తీవ్రమైన కరువు పరిస్థితులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని మరోవైపు ప్రభుత్వాలు ఉన్న నీటిని సద్వినియోగం చేసి రైతులకు అందించడంలో ఘోరంగా విఫలం చెందారని తెలిపారు. టీబి డ్యాం గేటు కొట్టుకుపోవడానికి కేంద్రంలోని బిజెపి, సిడబ్ల్యూసి కారణమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఉమ్మడి రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

యుద్ధ ప్రాతిపదికన డ్యామ్ గేట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టండి..: సిపిఐ బృందం మంత్రికి విజ్ఞప్తి

తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడం వల్ల అనంతపురం కర్నూలు,జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారని సాగునీటికి తాగునీటికి కష్టాలు ఏర్పడ్డాయని యుద్ధ ప్రాతిపదికన డ్యామ్ గేట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సిపిఐ బృందం కలిసి విజ్ఞప్తి చేసింది. మంగళవారం మంత్రి డ్యాం పరిశీలనకు వచ్చిన సందర్భంగా మంత్రిని సిపిఐ బృందం అక్కడే కలిసింది. నీటి వృథాను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డ్యాంను పరిశీలించిన వారిలో సిపిఐ ఉరవకొండ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

క్రస్ట్ గేటు స్థానంలో స్టాప్ లాక్ గేట్ ఏర్పాటుకు చర్యలు

- డ్యాం గేట్ల తయారీ నిపుణుడు కన్నయ్యనాయుడితో సీఎం సిద్ధరామయ్య చర్చ

- రైతులకు నీటి ఇబ్బంది లేదని హామీ

బళ్లారి, ఆగస్టు13, ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయం 19వ క్రస్ట్ గేట్ చైన్ లింక్ తెగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు టి.బి. డ్యాంను సందర్శించి పరిశీలన జరిపారు. ఈ సందర్భంలో టి.బి. బోర్డు అధికారులు, ఇంజినీర్లతో 19వ క్రస్ట్ గేట్ కొట్టుకుపోయిన ఘటనకు సంబంధించి సమాచారం ఆరా తీశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన డ్యాం క్రస్ట్ గేట్ల తయారీ ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయడితో మాట్లాడి వివరాలు పొందారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తుంభద్ర డ్యాంకు సంబంధించి 19వ క్రస్ట్ గేట్ కొట్టుకుపోయిన ఘటన బాధాకరమైనదని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని, ఖరీఫ్ పంటలకు అవసరమైన నీటి సరఫరాలో ఏమాత్రం ఇబ్బంది ఉండదని భరోసానిచ్చారు. తెగిన క్రస్ట్‌గేట్ స్థానంలో ఎలిమెంట్ స్టాప్ లాక్ గేటును అమర్చేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన క్రస్ట్ గేట్ల తయారీ ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో తాత్కాలిక స్టాప్ లాక్ గేట్ ను నిర్మించే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కన్నయ్యనాయుడు తాత్కాలికంగా 1.2 మీటర్ల (4 అడుగులు) ఎత్తుతో కూడిన ఎలిమెంట్లను తయారు చేసే ప్రక్రియ చేపట్టారు. అయితే స్టాప్ లాక్ గేట్ నిర్మాణానికి జలాశయంలో నిండుగా ఉన్న నీటిని దశలవారీగా నదిలోకి వదలక తప్పదని చెప్పారు. ప్రస్తుతం 1630 అడుగులుగా ఉన్న డ్యాం నీటి మట్టాన్ని 1625 డుగులకు తగ్గించి స్టాప్ లాక్ గేట్‌ను అమర్చడం జరుగుతుంది. ఒకవేళ 1625 అడుగుల(76.48 టీఎంసీలు)కు స్టాప్ లాక్ గేటు పెట్టేందుకు సాధ్యంకాని పక్షంలో జలాశయం నీటి మట్టాన్ని మళ్లీ 1621 అడుగుల(64.16 టీఎంసీలు)కు సేకరణను తగ్గించి స్టాప్ లాక్ గేటును అమర్చే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ గేటును అమర్చేందుకు కనీసం ఐదు రోజులు సమయం పడుతుందని తెలిపిన ముఖ్యమంత్రి, అపారస్థాయిలో తుంగభద్ర జలాశయం నుంచి నీరు వృథాగా వదిలినా అక్టోబర్ నెల వరకు తుంగభద్ర డ్యాంకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుందని, తిరిగి డ్యాం గరిష్ట నీటి మట్టం 1632 అడుగులకు చేరుకుంటుందని వాతావరణశాఖ అధికారుల నుంచి ఈ మేరకు సమాచారం అందినట్లు చెప్పారు. ఆగస్టులో 39, సెప్టెంబర్‌లో 30, అక్టోబర్‌లో 16, నవంబర్‌లో 40 టీఎంసీల ప్రకారం మొత్తం 90 టీఎంసీల ఇన్‌ఫ్లో తుంగభద్ర జలాశయానికి చేరవచ్చని వివరించారు. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 1629 అడుగులుగా ఉంది. డ్యాం ప్రస్తుత నీటి సామర్థ్యం 90 టీఎంసీలు కాగా ఇప్పటివరకు 25 టీఎంసీల నీటిని వదిలినట్లు చెప్పారు. రైతులకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది ఉండదని, వారు ఆందోళన చెందవద్దని తెలిపిన ముఖ్యమంత్రి మూడు నెలల్లోగా తిరిగి డ్యాంలో పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంలో రాష్ట్ర వసతి, వక్ ్ అల్పసంఖ్యాకుల సంక్షేమశాఖ మంత్రి, విజయనగర జిల్లా, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్, కొప్పళ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివరాజ్ తంగడిగి, చిన్ననీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఎస్.భోజరాజు, ముఖ్యమంత్రి ఆర్థిక సలహాదారుడు ఎలబుర్గ ఎమ్మెల్యే బసవరాజరాయరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు ఇ.తుకారామ్, కె.రాజశేఖర్ హిత్నాళ్, ఎమ్మెల్యేలు గవియప్ప, డా.శ్రీనివాస్, ఎన్.టి.కృష్ణనాయక్, ఎంపీ లత, కె.రాఘవేంద్ర, బాదర్లి హంపన్నగౌడ, బసవన్నగౌడ తుర్విహాల్, జె.ఎన్.గణేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం 19వ క్రస్ట్ గేట్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హైదరాబాద్ ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్య నాయుడితో వివరాలు తెలుసుకుంటున్నప్పటి దృశ్యం

మాతృ, శిశు మరణాలు అరికట్టాలి: డిఎంహెచ్‌ఓ డా.ఈ.బి. దేవి

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి దేవి

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృ మరణాలు, 19 శిశు మరణాలకు గాను 2 మాతృమరణాలు, 6 శిశు మరణాలను ర్యాండమ్‌గా మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సందర్భంగాజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ.. మాతృ మరణాలు శిశు మరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా మరణానికి గల కారణాలు తెలుసుకొని,మరో సారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రీషన్ ఫుడ్‌ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి, రక్తహీనతతో బాధపడకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మాతృమరణం జరిగినప్పుడు జిల్లా నోడల్ టీం కూడా క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీస్త్రీని 12 వారాలులోపు రిజిస్ట్రార్ చేసుకొని, ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిసిహెచ్‌యస్ డా.పాల్ రవికుమార్ డా.యుగంధర్ డిఐఒ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్ డా.నవీన్‌కుమార్, డా.శంకర్ నారాయణ, యంపిహెచ్‌ఈఒ లక్ష్మన్న, ఎంపిహెచ్‌యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుతోనే పథకాలకు అర్హులు

మాట్లాడుతున్న ఏఒ శ్రీలత

లేపాక్షి, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఈ-పంట నమోదునే రైతులు అన్ని పథకాలకు అర్హులవుతారని ఏఒ శ్రీలత, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఈ-పంట జాయింట్ అజమాయిషిపై రైతు సేవా సిబ్బందికి, విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు పంటకు ఈ-పంట నమోదు చేయాలని సూచించారు. స్వచ్ఛంధంగా విఆర్ఒలు, సర్వేయర్లు, రైతు సేవా సిబ్బంది రైతుల వద్దకు వెళ్లి పంట నమోదు చేసి ల్యాండ్ మార్క్ వివరాలను పొందుపరచాలన్నారు. సర్వేయర్లు, విఆర్ఒలు గుర్తించిన ఎడల రైతు సేవా సిబ్బంది, పంట నమోదును త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 15వతేదీలోపు పంట నమోదు పూర్తి చేసి రైతులతో ఈకెవైసి చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. పంట నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదన్నారు. రైతు వేసిన పంటను నమోదు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఒ వల్లీనాథ్, ఆర్ఐ ప్రమీల, ఉద్యాన విస్తరణ అధికారి లక్ష్మినారాయణ, విఆర్ఒలు, సర్వేయర్లు, రైతు సేవా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సన్మానించిన జనసేన నాయకులు

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 13 ప్రభాతవార్త,

మండల నూతన తహశీల్దార్‌గా పదవీభాద్యతలు చేపట్టిన సుమతిని మండల జనసేనా నాయకులు తహశీల్దార్ మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించి సన్మానించారు అనంతరం ససేనా నాయకులు పరిచయం చేసుకొన్న అనంతరం మండలంలోని రైతుల సమస్యలు ఎప్పటికేప్పుడు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేనా నాయకులు రాయుడు, క్యాతన్న, రాజావలి, తిప్పేరుద్ర, కరేగొడ, తిమ్మరాజు, ధనుంజయ, రాజేష్, శివ, హనుమంతు, హరిక్రిష్ణ, శివానంద, చిత్రలింగ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణంలో ఉన్న మట్టి దిబ్బలను తొలగింపు

శెట్టూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మట్టి దిబ్బలను తొలగించిన దృశ్యం

మండలంలోని కైరేవు గ్రామంలో జిల్లా ఉన్నత పాఠవాల ప్రాంగణంలో ఉన్నటువంటి మట్టి దిబ్బల వలన పాఠశాల విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉండేది. మొన్న జరిగినటువంటి స్కూల్ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన గౌని కల్లెశ్వరప్ప దృష్టికి పాఠశాల సిబ్బంది విద్యార్థులు సమస్యను తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన గౌని కల్లేశ్వరప్ప తన సొంత నిధులతో పాఠశాలలో ఉన్నటువంటి మట్టి దిబ్బలను, జేసిబి, ట్రాక్టర్ సహాయముతో తొలగించి చదును చేయించి సమస్యను శాశ్వత పరిష్కారం చూపారు. తాము విన్నవించిన వెంటనే సమస్యను పరిష్కరించినందుకు పాఠశాల కమిటీ చైర్మన్‌కి పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

తహశీల్దార్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికై ఈ నెల 16 నుండి బృందాల వారిగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఓబులేసు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం విఆర్ఒలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులమేరకు వాటిపరిష్కారం దిశగాచర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ మేరకు ఆయన షెడ్యూల్ విడుదల చేశారు. 16న మార్నేపల్లి, 17న అబ్బేదొడ్డి, 20న మామిడూరు, 21న రజాపురం, 22 శ్రీపురం, 23నధర్మాపురం, 24నబసినేపల్లి, 25నకరిడికొండలో గ్రామసభ లు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా 28న బేతాపల్లి, 29న ఊటకల్లు, 30నఊబిచెర్ల, 31నపెద్దొడ్డిలో గ్రామసభలు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 3న బ్రాహ్మణపల్లి, 4న ఈశ్వరపల్లి, 5న ఎర్రగుడి, 6న అనగానదొడ్డి, 10న తురకపల్లి, 11న కొత్తపేట, 12న ఎంగిలిబండ, 11న తొండపాడు, 17న జక్కలచెరువు, 18నచెట్నేపల్లి, 19నగుత్తిలో గ్రామసభలు నిర్వహిస్తామ న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో డిప్యూటితహశీల్దార్లు లలిత, లత, ఆర్ఐసందీప్, మండల సర్వేయర్ సాయి, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమహేశ్వరిదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

అమరాపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త

అమ్మవారికి విశేషపూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని మద్దనకుంట గ్రామంలో వెలసిన శ్రీమహేశ్వరి దేవాలయంలో మంగళవారం విశేషపూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారు జామున అభిషేకంతో పాటు విశేషపూజలు నిర్వహించారు. మహేశ్వరిదేవి ఆలయంలో నిర్వాహకులు మద్దనకుంట టిడిపి పంచాయతీ కన్వీనర్ యంజారప్ప ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అమరాపురం టిడిపి మండల కన్వీనర్ గణేష్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, మాజీ ఎంపిటిసి రవిప్రకాష్, మంజునాథ్చ, మల్లేష్యాదవ్, శకునప్ప, తిప్పేస్వామి, పూజారి సిద్ధప్ప, బంగారుపాళ్యం తిప్పేస్వామి, కృష్ణమూర్తి, సిద్ధేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

నింబగల్లువద్ద పగిలిన సీపీడబ్ల్యూ స్కీమ్ పైప్‌లైన్

-సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుండి ఉరవకొండకు నిలిచిన నీటి పంపింగ్

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

తాగునీటి పైప్‌లైన్ పగలడంతో వ్యవసాయ భూమిలో నీరు వృధాగా పోతున్న దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామ పమీపంలో మంగళవారం ఉదయం సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన ప్రధాన తాగునీటి పైప్‌లైన్ పగలిపోవడంతో నింబగల్లు స్కీమ్ నుండి ఉరవకొండకు నీటి పంపింగ్ ఆగిపోయింది. సీపీడబ్ల్యూ స్కీమ్ పంప్‌హౌస్‌కు సమీపంలోని ఒక వ్యవసాయ భూమిలో రైతు భూమి చదును పనులను జేసీబీతో చేయిస్తున్న క్రమంలో పైప్‌లైన్ పగలిపోయి నీరు వృధా అవ్వడం ప్రారంభమైంది. దీంతో గమనించిన స్కీమ్ కార్మికులు వెంటనే పంపింగ్‌ను నిలిపివేసి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం అందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫీన్ క్షేత్రస్థాయికి చేరుకొని పగిలిన పైప్‌లైన్‌ను పరిశీలించారు. రైతుతో సంప్రదించి అంతో ఇంతో పరిహారం వసూళులేసి పైప్‌లైన్ మరమ్మతులకై కర్నాటక ప్రాంతం నుండి పైపులు, జాయింట్లను తెప్పించేందుకు చర్యలు చేటట్టినల్లు సమాచారం.

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి గౌరవిద్దాం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

హర్ ఘర్ తిరంగా ర్యాలీ దృశ్యం

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతి ఇంటిపైన జాతీయ జండాను ఎగురవేసి గౌరవిద్దామని బీజేవైఎం నినదించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మంగళవారం ఉరవకొండ పట్టణంలో కళాశాల విద్యార్థులతో బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ పతాకాలతో 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్ర్య వచ్చి 77 సంవత్సరాలు అవుతోందని నాటి బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుండి దేశానికి విముక్తి కల్పించడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టారని వారిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదినేని లక్ష్మినారాయణ, నాయకులు లాలెప్ప, మనోహర్, నిరంజన్‌శెట్టి, ఇంద్రావతి సురేంద్రలతోపాటు ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు వడ్డే ఆంజనేయులు, వన్నూరుస్వామి, ఆంజనేయుఉల, మఠం అశోక్, మాలపాటి హరి ప్రసాద్ చౌదరి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కట్టుబడి సురేష్, రాష్ట్ర నాయకులు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, దగ్గుపాటి సౌభాగ్య, దగ్గుపాటి శ్రీరామ్, ధనుంజయ ఆచారి, సిద్దప్ప, నరసింహమూర్తి, రామాంజినేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీవీబీఎస్ ఉరవకొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా హెచ్.వన్నూరుస్వామి

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

వన్నూరుస్వామి

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) ఉరవకొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా విడపనకల్లు మండలం ఉండబండ గ్రామానికి చెందిన హెచ్.వన్నూరుస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు, కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా హెచ్.వన్నూరుస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంఘం ఆశయాలు, ఉద్దేశాలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని హై పవర్ కమిటీకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్.జి.ఎస్.ఎ ప్రణాళిక తయారీపై శిక్షణకు డుమ్మా కొట్టిన సర్పంచులు

-రెండవ రోజు ఒకరిద్దరు మినహా అందరూ గైర్హాజరు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తప్ప సర్పంచులులేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఆర్.జి.ఎస్.ఎ ప్రణాళిక 2024 -25 తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులకు జరుగు తున్న 3 రోజుల శిక్షణా కార్యక్రమంలో 2వ రోజు శిక్షణకు ఒకరిద్దరు తప్ప మిగిలిన సర్పంచులందరూ డుమ్మా కొట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ జరుగుతుండగా కార్యక్రమానికి సర్పంచులతోపాటు పంచాయతీ కార్యదర్శులందరూ హాజరై శిక్షణ పొందాల్సి ఉండగా తొలిరోజు కూడా కొందరే సర్పంచులు హాజరుకాగా రెండో రోజు పరస్థితి మరింత దయనీయంగా కనబడింది. ఇంచార్జ్ ఎంపీడీఓ జయరాములు, ఈఓఆర్డీ చంద్రమౌళి శిక్షణకు హాజరైన పంచాయతీ కార్యదర్శులకే వివిధ అంశాలపై అవగాహన కల్పించాల్సి వచ్చింది.

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

ధర్మవరం, ఆగస్టు 13 ప్రభాతవార్త

మృతి చెందిన చేనేత కార్మికుడు

ఓలేటి రమేష్‌నాయుడు అనే చేనేత కార్మికుడు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఓబులాయనపల్లి నుంచి చేనేత మగ్గం పనినిమిత్తం ధర్మవరంలోని శివరాంగనర్‌లో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న రమేష్‌నాయుడు ఉదయం గుండెపోటుతో కుప్పకూలి పడిపోయాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా ప్రథమ చికిత్స చేసి తరువాత అనంతపురం సవేరా తీసుకెళ్లేలోపు ప్రాణం పోయిందని వైద్యులు తెలిపినట్లు రమేష్‌నాయుడు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, అమ్మాయి బెంగుళూరులో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుండగా, అబ్బాయి విజయవాడలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడని, మృతుడి కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిందని కుటుంబ సభ్యులో రోదించారు.

బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

- చున్నీతో ఫ్యాన్‌కు ఉరి చేసుకుని బలవన్మరణం

గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆత్మహత్యకు పాల్పడిన కీర్తి

కీర్తి (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం గుంతకల్లులో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం ప్రాంతానికి చెందిన కీర్తి (21) అనే విద్యార్థిని స్థానిక రమ్య ఎడ్యుకేషనల్ నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ చదువుతోంది. పట్టణ శివారులోని పద్మావతి శ్రీనివాస ఆయుర్వేదిక్ కళాశాలలోని వసతి గృహంలోని 3వ అంతస్తులో విద్యార్థిని కీర్తి ముగ్గురు విద్యార్థినిలతో కలిసివుండేది. ఉదయం తనకు మనసు బాగలేదని కళాశాలకు రాలేనని తన తోటి విద్యార్థినిలతో చెప్పింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తన తోటి విద్యార్థిని పలుమార్లు ఫోన్ చేసినా తీయకపోవడంతో కీర్తి వుంటున్న గదికి వెళ్లి కిటికీలో నుండి లోనికి చూడగా కీర్తి ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. దీంతో తోటి స్నేహితురాలు బిగ్గరగా అరవడంతో కళాశాల యాజమాన్యం వచ్చి తలుపు పగులగొట్టి లోనికి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, సిఐ మహేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఇదిలా వుండగా కీర్తి తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వుండగా వీరిలో కీర్తి పెద్దకుమార్తె. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి వుంది.

చెత్తతో సంపదను సృష్టించుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలి

-ఉరవకొండ ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ సందర్శనలో ఎంపీడీఓ, ఈఓఆర్‌డీ

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో వర్మీ కంపోస్టు తయారీను పరిశీలిస్తున్న ఇంచార్జ్ ఎంపీడీఓ జయరాములు, ఈఓఆర్‌డీ చంద్రమౌళి, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సేకరించే తడి, పొడి చెత్తను సరైన పద్ధతిలో వినియోగించుకొని సంపదను సృష్టించుకోవడంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఇంచార్జ్ ఎంపీడీఓ జయరాములు, ఈఓఆర్డీ చంద్రమౌళి సూచించారు. ఆర్.జి.ఎస్.ఎ కార్యాచరణ ప్రణాళిక 2024-25పై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న 3 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు మంగళవారం ఉదయం పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన ఎస్‌డ్యూపీసీ షెడ్‌ను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కలసి సందర్శించి అక్కడ జరుగుతున్న వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వై.సురేష్‌బాబు నేతృత్వంలో విద్యార్థులు జాతీయ జండా చేతబట్టి స్థానిక కళాశాల నుండి చిన్నముష్టూరు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా వై.సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపైన తప్పకుండా జాతీయ జండాను ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ కె.వెంకటేష్‌నాయక్, కళాశాల శిక్షణ, ప్రాంగణ అధికారి ఎస్.అలీహాప్ హుసేన్, అధ్యాపకులు పి.రామానాయుడు, కె.ధనలక్ష్మి, పి.చంద్రంబాబు, జెడ్.మోసెస్ రవీంద్రనాథ్, డా॥ఎన్.సులోచన, బి.చంద్రమోహన్, జి.రాజేష్, జి.రాజేష్‌కుమార్, పి.వి.చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతి నాటికి విగ్రహం ఏర్పాటు చేసుకుందాం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

వడ్డేర్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వడ్డేర్లు

వచ్చే ఏడాది జనవరి 11 స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి నాటికి ఆయన విగ్రహాన్ని ఉరవకొండలో ఏర్పాటు చేసుకుందామని వడ్డేర్లు నిర్ణయించారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిధిగృహంలో మంగళవారం ఉరవకొండ నియోజవకర్గ వడ్డేర్ల ఆత్మీయ సమావేశం జాతీయ వడ్డేర్ల ఐక్యత, ఎస్టీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా॥వి.వడ్డే కుళ్లాయప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో వడ్డేర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. వడ్డేర్ల జాతిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చరించి నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని ఐక్యంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. వడ్డేర్ల జాతి గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి స్వాతంత్ర్య సమయమోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఉరవకొండలో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముందని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో వడ్డే కుళ్లాయప్ప, లాలుస్వామి, భీమేష్‌బాబు, శంకరయ్య, శివ, శివరుద్ర, ధనుంజయ, వెంకటేష్, గంగరాజు, త్యాగయ్య, రామాంజినేయులు, ప్రసాద్, వీరన్న, శివరాంపేట రామాంజినేయులు, శివ, గురుస్వామి, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

అగళి, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని సూపరింటెండెంట్ సుబ్బారావు తెలిపారు. రైతులకు భూ సమస్యలు, సరిహద్దు సమస్యలు, పేర్లు తప్పులుగా ఉండటం, పట్టాభూమి అసైన్డ్ భూమిగా, అసైన్డ్ భూమి పట్టా భూమిగా నమోదు కావడం, చుక్కల భూములు, రెండు లక్షల ఖాతాలకి చేరిన భూముల సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇది ఒక చక్కని వేదిక అని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు తెలిపారు. నర్సాంబూది రెవెన్యూ గ్రామంలో 16-8-2024న సభ నిర్వహిస్తామని గ్రామ పంచాయితీ ఆఫీసులో ఈ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏకెడి హళ్లిలో 17న, 19న మధూడి పంచాయితీలో, 20న రావుడి పంచాయితీలో, 21న ఇనగలూరు పంచాయితీ, 22 కోడిపల్లి పంచాయితీ, 23వ తేది హుళ్లెకెర దేవరపల్లి, 24న బ్యాడిగెర, 27న అగళి పంచాయితీ పరిధిలో రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పంచాయితీలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత సర్పంచులదే

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రమణారెడ్డి.

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త

గ్రామ సర్పంచులు పంచాయితీ కార్యదర్శుల సహకారంతో గ్రామలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సర్పంచులదేనని పుట్టపర్తి ఎంపిడివో నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని కప్పలబండ చెత్త నుండి సంపద తయారి కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పుట్టపర్తి ఎపిపి రమణారెడ్డి, ఎంపిడివో నాగేశ్వర్‌రెడ్డి, ఈఓఆర్‌డి అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రసింగించారు. పంచాయితీ కార్యదర్శులకు, సర్పంచులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు గ్రామ పంచాయతీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సిబ్బంది ద్వారా ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తడి చెత్తను పొడి చెత్తను ఇళ్ళ దగ్గరే వేరుచేసి షెడ్డు దగ్గరకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి పంచాయితీ నందు చెత్తతో సంపద తయారి కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారు చేసే విధంగా సర్పంచులు కార్యదర్శులు, పర్యవేక్షించి పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజల త్యాగాలపై ప్రదర్శన ఏర్పాటు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రదర్శనను ప్రరంభిస్తున్న మాజి సైనికులు కల్నల్ సుందర్

ఆగష్టు 14వ తేదీన దేశ విభజన భయానకాల స్మారక దినం గా ప్రతి ఒక్క పౌరుడు జరుపుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోడి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కెనరా బ్యాంక్ శాఖ వారి ఆధ్వరనయంలో మంగళవారం లీడ్ డిస్ట్రిక్ డివిజన్ మేనేజర్ ఏవీ రమణ కుమార్ అధ్యక్షతన విభజన కష్టాలను స్మృతి దివస్ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా దేశ చరిత్రలో మర్చిపోలేని విభజన సమయంలో ప్రజల పోరాటం, త్యాగాలను స్మరించుకొనుటకై బ్యాంకు నందు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజి సైనికులు కల్నల్ సుందర్, సీనియర్ సిటిజెన్లు మురళిరామస్వామి, గుడిపూడి యుగంధర్ హాజరయ్యారు. అనంతరం బ్యాంకు లబ్దిదారులు ఇతరులు ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా సామాజిక విబేధాలు, అసమానతలు అనే విషయాన్ని తొలగించడంతోపాటు ఏకత్వం, సామాజికి సామరస్యం, మానవ సాధికారత సూర్తిని మరింత బలోపేతం చేసుకొవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్, బ్యాంక్ సిబ్బంది, వివేకానంద, శివప్రసాద్ అశోక్‌రెడ్డి, నరసింహులు, వెంకటేష్, బాలు, గొపినాయక్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి సిఎం, డిప్యూటి సిఎంల చిత్రపటాలు అందజేత

విడపనకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

సిఎం, డిప్యూటి సిఎం చిత్రపటాలను అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి టిడిపి మండల నాయకులు మంగళవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను అందచేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు కావస్తున్నా వారి చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయకపోవడంతో టిడిపి నాయకులు బండి పాపారాయుడు, విజయ్‌కుమార్, గుప్తా, వాల్మీకి జయరాములు, ఆటో అంజి, అమరేష్‌లు సిఎం, డిప్యూటి సిఎం చిత్రపటాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో తమశీల్దార్ సునీతబాయి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తచెరువు వక్ఫ్ ఆస్తులపై విచారణ

కొత్తచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఇరువర్గాలతో విచారణ జరుపుతున్న విచారణ అధికారి

మండల కేంద్రమైన కొత్తచెరువులోని హజరత్ మస్తాన్ వలి షా దర్గా సంబంధిత వక్ఫ్ ఆస్తులలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ క

నగరంలో సమస్యల్ని పరిష్కరించండి

- ఎమ్మెల్యే దగ్గుపాటి సిపిఐ నాయకులు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఐ నగర కమిటీ నాయకులు శ్రీరాములు, రమణయ్య, అల్లిపీర, ప్రసాద్‌గౌడ్, సంతోష్, రామయ్య, ఇతర నాయకులు మంగళవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిశారు. గత ఐదేళ్లుగా జరుగుతున్న పరిణామాలు, వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎమ్మెల్యేకి వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వాసుపత్రిని వెయ్యి పడకల ఆసుపత్రిగా మార్చి అక్కడ సౌకర్యాలు కల్పించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ చేపట్టాలన్నారు. సెంట్రల్ పార్కు స్థలాన్ని కబ్జా కోరల నుంచి విడిపించి.. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 140 కోట్లతో ఎపియండిపి పైపులైన్ ద్వారా 50 డివిజన్లకు ట్యాంకులు నిర్మించి, మంచి నీరు అందించాలని పనులు చేపట్టారని, ఇందులో పాతూరుకు సంబంధించి 18 డివిజన్లకు పైప్‌లైన్ వర్క్ పెండింగ్‌లో ఉందన్నారు. న్యూటౌన్ ప్రజలకు ప్రతిరోజు మంచి నీటి సరఫరా చేస్తున్నారని, పాతూరు ప్రజలకు మాత్రం 2 రోజులకు ఒకసారి నీరు అందడం కష్టంగా మారిందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ నాయకులు చెప్పిన సమస్యలన్నీ ఎమ్మెల్యే తెలుసుకున్నారు. వీటితో ఇప్పటికే కొన్నింటిపై చర్యలు ప్రారంభమయ్యాయని, మరికొన్నింటిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వాసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమస్యల్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుదాం

78 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం నగరంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థులతో 78 అడుగుల జాతీయ జెండా విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతపురం డిఎస్పీ అంబేద్కర్‌కి పూలమాల వేసి విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఎస్పీ, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓటూరు పరమేష్ మాట్లాడుతూ.. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని ఈ సందర్భాల్లో దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు త్యాగం చేసి 200 సంవత్సరాల బ్రిటీస్ పాలకులు పరిపాలన నుంచి దేశ విముక్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు శివ, భీమేష్, ఐద్వా నాయకులు చంద్రిక, కుమారి, రాధా, లలితమ్మ, మదీనా, గౌతమి, నీలవేణి, లక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు సోము, గణేష్, సాయి, వీర తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితుల సమాయార్థం ఏఐవైఎఫ్ విరాళాల సేకరణ

విరాళాలు సేకరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

కేరళ వరద వాయనాడ్ జిల్లా బాధఙతుల సహాయార్థం మంగళవారం ఉదయం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. కేరళలో కొండ చరియలు విరగటం, విపరీతమైన వరద రావడం వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు వేలాది మంది గల్లంతయ్యారని, అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారని అన్నారు. అందరూ కూడా తమతమ స్థాయిలో మానవతా దృక్పథంతో సహాయం అందించి ఏదైనా ప్రకృతి విలయానికి నష్టపోయిన వారికి చేయూతనివ్వడానికి మేమున్నామంటూ వారి సహాయ గుణాన్ని చాటుకున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దాన్ని జాతీయ విపత్తుగా భావించి పూర్తిస్థాయిలో సహకరించాల్సిన బాధ్యతను విస్మరించి ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్న వయనాడ్ జిల్లా ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు ఛాంద్‌బాషా, చంద్రశేఖర్ కుమార్, రాంబాబు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్

బుక్కరాయసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త



కిరణ్‌కుమార్

రాష్ట్ర వాల్మీకి బోయసంఘం అనంతపురం జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శిగా బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన అర్నేని కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర హైపర్ కమిటి ఉత్వర్వులు జారిచేయడం జరిగింది. ఈ సందర్భంగ కిరణ్‌కుమార్ మాట్లడుతూ రాష్ట్ర వాల్మీకి సంఘం నా మీద నమ్మకంతో నాకు ఇంత పెద్ద పదవిని నియమించినందుకు రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులు అభినందనలు, వాల్మీకి బోయ జాతి హక్కులకోసం అనునిత్యం వాల్మీకి సోదరులను కలుపుకొని ముందుకు పోతామన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేవిధంగ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అంతకంటే ముందు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపీల తో సమావేశం నిర్వహించి అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేవిధంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

15100ను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివకుమార్‌యాదవ్
- పాళ్యంతండాలో ఉచిత న్యాయ సేవా సందస్సు

చట్టాలపై అవగాహణ కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివకుమార్‌యాదవ్.

పామిడి, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఉచిత న్యాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. మండల పరిదిలోని పాళ్యంతండాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గిరిజన సంక్షేమ, వైద్య, ఆరోగ్యశాఖల సహకారంతో మంగళవారం ఉచిత న్యాయ సేవా సదస్సు, వైద్యశిభిరాన్ని నిర్వహించారు. చట్టాలపై అవగాహ్ణ, భూములు, కుటుంబ, బార్యభర్తల తగాదాలు, క్రిమినల్ కేసులు పరంగా పోలీస్‌స్టేషన్ నందు పరిష్కారం లభించని పక్షంలో కోర్టును ఆశ్రయించినప్పుడు ఉచిత న్యాయం కోసం అనంతపురం జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఎద్దులపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఉదయాకర్, గార్లదిన్నె మెడికల్ ఆఫీసర్ మంజుల అనీమియా వివిధ రోగాలతో సతమతం అవుతున్న 128 మంది గిరిజనులకు వైద్యసేవలను అందజేశారు. అనీమియాపై అవగాహణ కల్పిస్తూ గిరిజన ప్రాంతాల్లో మేనరికం వివాహాలు చేసుకోవటం ద్వార వారికి కలిగే సంతానం బరువు తక్కువగా ఉండటం, అంగవైకల్యం సంక్రమిచంటం జరుగుతుందని ప్రధానంగా పౌష్టికాహారాన్ని తీసుకోకపోవటం ఒక కారణం అని చెప్పవచ్చన్నారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత, డిపిఎంఓ రవిశంకర్, ఎంపీడీఓ డి.ప్రభాకర్, డిప్యూటి తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఎంఈఓ జయానాయక్, సూపర్‌వైజర్లు సుధాకర్, శ్రీరాంరెడ్డి, ఏఎన్ఎం లక్ష్మిదేవి, ఎంఎల్‌హెచ్‌పి తిరుపాల్‌బాయి, టిడిపి నాయకులు రాజేష్‌నాయక్, రమేష్‌నాయక్, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన

వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన కల్పిస్తున్న ఈఓఆర్‌డి శశికళ.

పామిడి, ఆగస్టు 13 ప్రభాతవార్త

వర్మీకంపోస్ట్ తయారీపై ఈఓఆర్‌డి శశికళ సర్పంచులకు అవగాహణ కల్పించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణల ద్వార గ్రామ పంచాయతీలు సాధించాల్సిన గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయంపై సర్పంచులు, కార్యదర్శులకు రెండవరోజు శిక్షణా తరగతుల్లో బాగంగా మంగళవారం మండల పరిదిలోని పాళ్యం ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌లో తడిచెత్త పొడిచెత్తను వేరుగా చేస్తూ వర్మీకంపోస్ట్ తయారీపై ప్రయోగాత్మకంగా వివరించారు. మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి, టిడిపి నాయకులు గుర్రం నారాయణస్వామి, సర్పంచు రామాంజనేయులు, కార్యదర్శి సత్యనారాయణ, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగమూర్తుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

ర్యాలీ చేపడుతున్న దృశ్యం

పామిడి, ఆగస్టు 13 ప్రభాతవార్త

త్యాగమూర్తుల పోరాట ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందని ఎంపీడీఓ డి.ప్రభాకర్ పేర్కొన్నారు. 75వ ఆజాదికా అమృత్ మహోత్సవాల కొనసాగింపుగా జరుగుతున్న హర్ ఘర్తిరంగా కార్యక్రమంలో బాగంగా మంగళవారం పట్టణంలో జాతీయ జెండాలతో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు ర్యాలీ చేపట్టారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ నినదింగా ఎంపీడీఓ డి.ప్రభాకర్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను వివరించారు. ఈకార్యక్రమంలో మెప్మా టిఎంసి చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగిన సర్వసభ్య సమావేశం:

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మొదటగా విద్యాశాఖాధికారి తిరుపాల్ నాయక్, ఆరోగ్యశాఖ డాక్టర్ కల్పనలు మండలంలోని అన్ని పంఛాయతీలలో సీజన్ వ్యాధులు ప్రభలకుండా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అంగన్‌వాడీకి సంబంధించిన కిట్లను మద్దేపల్లికి సరఫరా రాలేదని గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. గర్భవతులకు, బాలింతలకు పోషకాల పౌష్టికాహార పధార్థాలు లేకుంటే ఆనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని, కావున సంబంధితన అధికారులు గ్రామానికి పౌష్టికాహారం కిట్లను సప్లై చేయాలని వారు తెలిపారు. ఉపాధి పథకం క్రింద 203 ఎకరాల పండ్లతోటలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని, మిగిలిన రైతులు పండ్లతోటలు పెట్టుకోవాలంటే దరఖాస్తు చేసుకోవాలని, వారి వివరాలపై నమోదు చేస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ పంఛరత్నమ్మ మాట్లాడుతూ రోజువారి రద్దీగా ఉన్న పెట్రోల్ బంక్ రోడ్డు అద్వాన స్థితిలో, వర్షాభావానికి గుంతలగా మారి చెరువులలాగా ఉండటంతో పాదఛారులు ఇబ్బందిగా ఉందని, నాలుగు సంవత్సరాలుగా అధికారులు పట్టించుకోలేదని, పై అధికారులు గమణించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్‌లు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన పెరవలి నేతలు

ఎమ్మెల్యే బండారు శ్రావణితో టిడిపి నేతలు

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

పెరవలి టిడిపి నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, వెంకటరాముడు, గ్రామసర్పంచు రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దారును కలిసిన జై భీమ్ కమిటీ సభ్యులు

తహశీల్దారును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం బహుజన సమాజ్ పార్టీ, భారతీయ భీమ్‌సేన కమిటీ సభ్యులు ఇటీవల నూతనంగా తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగ పుస్తకాలు అందజేశారు. మండల వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నంపల్లి రమేష్, కన్నంపల్లి ఓబులపతి, కల్లూరు సురేష్, ముకుందాపురం రాము, పుష్పరాజు, శ్రీరాములు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు మంజూరు చేయండి

బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

పాడి పశువులకు, గొర్రెలకు, మేకలకు విరివిగా బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేయాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ బ్యాంకు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కల్లూరు స్టేట్ బ్యాంకు మేనేజర్ రామాంజినేయులును కలిసి బ్యాంకు పరిధిలోని కల్లుమడి, గుమ్మేపల్లి, ఏకుల నాగేపల్లి తదితర గ్రామాలతోపాటు చాలా గ్రామాల్లో పేద రైతులు ఉన్నారని, వర్షాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున బ్యాంకు నుంచి పాడి పశువులు, గొర్రెలు, మేకలకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, రామసుబ్బారెడ్డి, సుంకన్న, నాగరాజు, సురేష్, ఆదినారాయణ, నల్లప్ప, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపదపై అవగాహన నిర్వహణ

వర్మి కంపోస్టు ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో చెత్త నుంచి సంపదపై అవగాహన, నిర్వహణ రెండో రోజు గ్రామ పంచాయితీ సర్పంచులకు, కార్యదర్శులకు కల్పించారు. ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఈఓఆర్డి మురళీకృష్ణ వర్మి కంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వర్మి కంపోస్టు తయారు చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యలను వారు వివరించారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

- తహశీల్దారు ఎస్.బ్రహ్మయ్య

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నెలకొన్న రెవెన్యూ భూ సమస్యలు సర్వే సమస్యలను త్వరగా పరిష్కరించడానికి కృషి చేయాలని తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆయన విఆర్ఓలు, గ్రామ సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వారివారి పరిధిలోని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, మండల సర్వేయర్ గోవిందరాజు, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, విఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆగస్టు 15వ తేది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరో మూడు పథకాలు అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు అన్నా క్యాంటీన్లు మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా ఉంటుందని ఆయన తెలిపారు.

దేవుని ఆజ్ఞలను ప్రతి ఒక్క దైవసేవకుడు జ్ఞాపకం చేసుకోవాలి

- పరిశుద్ధ రావు, ఎలీయెజెర్,బందెల రాజు.
- జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్
- రావడంలో అసోసియేషన్ సభ్యులందరి కృషి ఉంది,అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,ఆగస్టు13ప్రభాతవార్త:

దేవుని ఆజ్ఞలను ప్రతి ఒక్క దైవసేవకుడు జ్ఞాపకం చేసుకోవాలని కర్మేలు గాస్పల్ మినిస్ట్రీస్ పరిశుద్ధ రావు,జాయింట్ కార్యదర్శి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఎలీయెజెర్, ఏడిపిబ్ల్యూఏ ఏఓ గౌరవ అధ్యక్షులు బందెల రాజు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం హోసన్నా హోలీ గాడ్ చర్చ్‌లో రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 50వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా ముఖ్య ప్రసంగీకులు కర్మేలు గాస్పల్ మినిస్ట్రీస్ పరిశుద్ధ రావు,జాయింట్ కార్యదర్శి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ డాక్టర్ ఎలీయెజెర్,ఏడిపిబ్ల్యూఏ ఏఓ గౌరవ అధ్యక్షులు బందెల రాజు హజరై మాట్లాడుతూ దేవుని ఆజ్ఞలను ప్రతి ఒక్క దైవసేవకుడు జ్ఞాపకం చేసుకోవాలన్నారు. మూల లేఖనముగా తీసుకుని దైవ సేవకుడు పాత నిబంధన మందసము దలమన్నా గలబంగారు పాత్ర,చిగురించిన అహరోను చేతి కర్ర నిబంధన పలకలవలె అనగా ఆత్మీయ ఆహారము పంచిపెట్టే వ్యక్తిగాను అదే విధంగా లోకమునకు పునరుద్ధానప వాసనగా జీవపు వాసనగాఉండాలన్నారు. జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెహెమ్యా రెడ్డివారి నాగరాజు అధ్యక్షతన 50వ సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవడం దైవ సేవకులకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి జిల్లాలో అనేక చర్చిల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు దైవ సేవకులు ఆనారోగ్యం బారినపడిన వారికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు అనేక సేవకార్యక్రమాలు నిర్వహించడం వలన అసోసియేషన్ తరుపున అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లండన్ వారు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్మెంట్‌ను అందివడం జరిగిందన్నారు. నెహెమ్యా రెడ్డివారి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో దైవ సేవకుల సంక్షేమం కోసం గత నాలుగు సంవత్సరాల క్రితం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అప్పటి నుంచి ఇప్పటీ వరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్చిల అభివృద్ధికి,దైవ సేవకులు సంక్షేమానికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు విద్యార్థులకు, ఆనాధులకు, అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించాడాని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లండన్ వారు గురించి మన అసోసియేషన్‌కు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్మెంట్‌ను అందివడం జరిగిందన్నారు. ఈ సర్టిఫికెట్ రావడంలో కమిటీ సభ్యులు అందరి కృషి ఉందన్నారు. జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎప్పుడు సేవ కార్య క్రమాలు చేయడానికి ముందుంటుందన్నారు. ముఖ్య అధిదులను ఘనంగా సన్మా నించారు. 21 మంది పాస్టర్స్‌కు రూ.1000 చోపున ఆర్థిక సహాయంను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ మార్క్,జిఆర్, ఆనంద్, జీవన్‌బాబు,సంఘ సభ్యులు పాస్టర్లు రూఫస్ కుమార్,శాంతవర్ధన్, జహంగీర్ జాషువా,లాబాను సుధాకర్,వైపి.బాబు,బిషప్ వాసు అనిల్ కాంత్,ప్రకాష్, చల్లా కిషోర్ చౌదరి, హరి,అన్నసుబాబు,పాల్ తో పాటు అనేక మంది దైవ సేవకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

- రెండోరోజు సర్పంచుల,కార్యదర్శుల శిక్షణ తరగతుల్లో డియల్‌పిఓ సుమన జయంతి,ఎంపిడిఓ వై.పుల్లయ్య.

అనంతపురం రూరల్,ఆగస్టు13ప్రభాతవార్త:

శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న అధికారులు

గ్రామ పంచాయితీల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని అధికారులు ప్రజాప్రతినిధులు సమ న్వయంతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని డియల్‌పిఓ సుమన జయంతి,ఎంపిడిఓ వై.పుల్లయ్య, ఈఓఆర్‌డి ముత్యాలరెడ్డి తెలిపారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలంలోని సర్పంచులతో పాటు గ్రేడ్ 1 నుంచి 5 వరకు గల పంచాయితీ కార్యదర్శులకు రెండోప రోజు ఆకుతోటపల్లిలో గ్రామాల్లోని వివిధ అంశాలపై ఎంపిడిఓ వై. పుల్లయ్య అధ్యక్షతన ఈఓఆర్‌డి ముత్యాలరెడ్డి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో పంచాయితీల్లో వివిధ విషయాలపై సర్పంచులకు,కార్యదర్సులకువివరించారు. ఈ కార్యక్రమానికి డియల్‌పిఓ సుమన జయంతి హజరైయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అలాగే వీధిలైట్లు వంటీ మౌళిక వసతులకు గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామ పాలనంత సర్పంచుల చేతి ఉంటుందని కావున గ్రామ అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్య పాత్ర అని గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఆకుతోటపల్లి గ్రామ పంచాయితీలో గల చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని సర్పంచులు, అధికారులు సందర్శించి ఆ కేంద్రంలోని వివిధ పరికరాలను, చెత్త నుంచి సంపద ఎలా సృష్టంచవచ్చో పరిశీలించారు. ఈ కార్యదర్శులు అశోక్‌బాబు, మహేశ్వరరెడ్డి, ప్రేమ్‌కుమార్, యు.హిదయతుల్లా, సర్దార్‌లి, నరవసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

డిఈఓ ఆఫీస్ పర్యవేక్షకులుగా లక్ష్మినారాయణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం పర్యవేక్షకులుగా లక్ష్మినారాయణను నియమిస్తూ కడప ఆర్జెడి కె.శామ్యూల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న పర్యవేక్షకులు శ్రీనాథ్‌జూన్‌లో పదవీ విరమణ పొందారు. దీంతో ఆయన ఇన్‌చార్జ్ బాధ్యతలను అక్కడే పని చేస్తున్న పర్యవేక్షకులు ఆదినారాయణకు అప్పగిచారు. ఆయన స్థానంలోకి నంద్యాల జి

04ATP13_04ATP13.qxd 13-08-2024 PM 10:37 Page 1

తుంగభద్ర డ్యాంను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

తుంగభద్ర డ్యాం బ్లూ ప్రింట్ పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారత వరద ప్రవాహంతో తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ చైన్ లింగ్ తెగిపోవడంతో గేట్ కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించి, డ్యామ్ బ్లూ ప్రింట్స్‌ను మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబులు పరిశీలించి అనంతరం సంబంధిత అధికారులతో చర్చించారు.

కెమెరామెన్ శేఖర్ పార్థివ దేహానికి నివాలులు అర్పించిన తాడిపత్రి ఎమ్మెల్యే

శేఖర్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా టివి5 కెమెరా మెన్ శేఖర్ సోమవారం హఠాన్మరణం చెందడంతో నేడు (మంగళవారం) తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి వారి నివాసానికి చేరుకుని శేఖర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టివి-5 కెమెరామెన్ భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం టివి-5 కెమెరామెన్‌గా పని చేసినటువంటి చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దహన సంస్కారాలకు 50వేలు అందజేశారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

అన్నప్రసాద వితరణ గావిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుల్లాజర్ పేటకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చాగల్లు రేగటి లక్ష్మయ్య 8వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమార్తెల ఆధ్వర్యంలో మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వారి కుమార్తెలు వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రేగటి లక్ష్మయ్య కుమార్తెలు మాట్లాడుతూ.. తమ తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సుమారు 300 మందికి రోగుల సహాయకులకు అనాథలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ తండ్రి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అన్నదాన కార్యక్రమమే కాకుండా పేదలకు దుప్పట్లు, బట్టలు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, తదితర సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

వసుంధరదేవి చేతుల మీదుగా విరాళం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం ఫ్రూట్ మండి మర్చంట్ టివిఎన్ వెంకటేశులు 1,01,116 రూపాయలను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాత వెంకటేశులుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

హిందూపురం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

కుంభాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి మహా కుంభాభిషేకం, అష్టబంధన జీర్ణోద్ధరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

వర్షానికి కూలిన పాఠశాల కాంపౌండ్

దుకాణంలోకి నీరు చేరిన దృశ్యం

హిందూపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త

పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. హిందూపురం మండల వ్యాప్తంగా 74.6 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీవర్షానికి హిందూపురంపట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. ఇందులో భాగంగా కిరికెర బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ కూలింది. అదేవిధంగా ఎన్‌టిఆర్ సర్కిల్‌లో పలు దుకాణాల్లోకి వర్షం నీరు చేరింది. పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ మొత్తం నీటిమయమైంది. అదేవిధంగా సోమవారం పట్టణంలో శంకుస్థాపన జరిగిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణం మొత్తం నీటితో నిండిపోయింది.

సంగప్ప సన్ రైజర్స్‌కు క్రీడా పరికరాలు పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

క్రీడా పరికరాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఈ నెల 15వ తేది నుంచి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెపిఎల్ టోర్నమెంట్‌లో ఆడబోతున్న సంగప్ప సన్ రైజర్స్ టీంకు కెపిఎల్ టోర్నమెంట్ ఇన్‌చార్జ్ గోపి చేతుల మీదుగా క్రీడ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక వివేకానంద పబ్లిక్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమం కందోజీ సంగప్ప, ఆధారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

కంబదూరు వద్ద వ్యక్తి దారుణ హత్య

కంబదూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని ఐపార్సుపల్లి గ్రామానికి చెందిన హరిజన తిప్పేస్వామి(40) అనే వ్యక్తి కంబదూరు వద్ద దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. వివాహేతర సంబంధం కారణంగానే హరిజన తిప్పేస్వామి హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన నిందితులను 24 గంటలలో పోలీసులు కేసు ఛేదించినట్లు మీడియాకు తెలిపారు.

అక్క మృతిని జీర్ణించుకోలేక తమ్ముడు ఆత్మహత్య

కంబదూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మృతి చెందిన తమ్ముడు పవన్ (ఫైల్‌ఫోటో)

అక్క మృతిని జీర్ణించుకోలేక ఓ తమ్ముడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కంబదూరులో మంగళవారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన భాగేపల్లి రామాంజినేయులు, రామలక్ష్మమ్మ ఒక కుమార్తె కుమారుడు సంతానం. కుమార్తె గౌతమి నాలుగు రోజుల క్రితం మృతి చెందింది. అక్క మృతితో తమ్ముడు పవన్ (28) తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీంతో అక్కమరణాన్ని తట్టుకోలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే గుర్తించిన బంధువులు కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ విషయమై పోలీసులను వివరణ అడగగా ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతామన్నారు.

ఆర్‌యంపీలు ప్రథమచికిత్సలు మాత్రమే చేయండి డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 13 ప్రభాతవార్త,

ఆర్‌యంపిలతో సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్

మండంలోని అన్ని గ్రామాల ఆర్‌యంపీ లతో డాక్టర్ రాజేష్ కుమార్ మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ అర్‌యంపీలు గ్రామాలలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని గర్భవతులకు,చిన్న పిల్లలకు,బాలింతలకు చికిత్స అందించకూడదని అన్నారు.ఆర్‌యంపీలు ప్రథమచికిత్స బోర్డులను ఏర్పాటు చేసుకోని అవసరమైన చికిత్సకు ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపాలని సూచించారు అలా కాకుండా ఆదేశాలను అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండంలోని అందరు ఆర్‌యంపీలు హాజరైయ్యారు.

కెమెరామెన్ శేఖర్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

గుండెపోటుతో మరణించిన టివి-55 కెమెరామెన్ శేఖర్ భౌతిక కాయానికి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, సంతాపంతెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మృదుస్వభావి మంచివ్యక్తిని కోల్పోయం. శేఖర్ఆత్మకు శాంతికలగాలని భఘవంతుని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

హత్య జరిగిన 24 గంటల్లోనే కేసు ఛేదించిన కంబదూరు పోలీసులు

- ఇద్దరు నిందితులు అరెస్టు - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో మీడియాకు వివరాలు వెల్లడించిన కళ్యాణదుర్గం డిఎస్పీ

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

కంబదూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నిన్న జరిగిన తిప్పేస్వామి హత్యకేసును పోలీసులు 24 గంటల్లోపే ఛేదించారు. ఈ హత్య కేసులో కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజు అలియాజ్ రాజన్న, నరేష్‌లను అరెస్టు చేశామని కళా్యణదుర్గం డిఎస్పీ రవికుమార్ వెల్లడించారు. అక్రమ సంబంధం నేపథ్యంలో.. కంబదూరు నుంచి స్వగ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తున్న తిప్పేస్వామిని ఈ ఇద్దరు నిందితులు నిన్న సాయంత్రం అడ్డగించి బండరాయితో మోది కడతేర్చినట్లు విచారణలో తేలిందని డిఎస్పీ చెప్పారు. ఈ హత్యా ఘటనపై కంబదూరు పోలీస్‌స్టేషన్ క్రైమ్ నెంబర్ 153/2023 యు/ఎస్ 126(2), 103(1) ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ కేసు నమోదు చేసి ఈ ఇద్దర్ని అరెస్టు చేశామన్నారు. మీడియా సమావేశంలో సిఐ నాగరాజు, ఎస్సై ఆంజినేయులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యామ్‌లో కొత్త గేటు నిర్మాణం నిపుణులకు ఒక సవాల్

- డ్యామ్ ముందర భాగంలో కొట్టుకుపోయిన గేటు ఉందా..?

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు చర్యలు చేపట్టడం ఇంజినీరింగ్ సాహసమేనని నిపుణులు చెబుతున్నారు. 19 నెంబర్‌గేటు స్థానంలో 60 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు ఉన్న భారీ గేటును అమర్చనున్నారు. ఒకవైపు నీరు వస్తుండగానే దీన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన పనులను జిందాల్‌తోపాటు మరో రెండు సంస్థలకు అప్పగించారు. గేటు ముక్కలను తయారు చేసి తుంగభద్ర డ్యామ్ వద్దకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. మూడు సంస్థలు తయారు చేసిన గేటు ముక్కలను ప్రవాహం మీద ఉంచి అక్కడే వెల్డింగ్ చేసి అతుకులు పెట్టనున్నారు. 8 అడుగుల ఎత్తులో భారీగా వెళ్తున్న ప్రవాహం మీద నుంచి నీరు శెల్తుండగా గేటు అమర్చడం సాహసోపేతమైన చర్యగా నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోయి భారీగా నష్టంచోటు చేసుకున్న విషయం తెలిసిందే. రాయలసీమతోపాటు కర్ణాటకలోని బళ్లారి రాయచూరు తదితర జిల్లాలకు సాగునీరు తాగునీరు సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం నుంచి కొట్టుకుపోయిన 19 నెంబర్ గేటు 100 మీటర్ల దూరంలో పడిఉందని ప్రచారం జరుగుతోంది. కొట్టుకుపోయిన గేటు దొరికిందని ప్రచారం ఉంది. అయితే తుంగభద్ర డ్యాం అధికారులు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. తుంగభద్ర జలాశయం నుంచి బయటికి భారీ ప్రవాహం వెళ్తోంది. గేటు ఫలానా చోట దొరికిందని స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. అయితే జలాశయం నుంచినీరు కిందికి వెళ్లే సమయంలో ఒకచోట నీరు పైకి లేస్తోందని, అక్కడే డ్యాం నుంచి కొట్టుకుపోయిన గేటు ఉంటుందని డ్యాం అధికారులు అనధికారికంగా చెబుతున్నట్లు తెలిసింది.

ఎస్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

వాహనాలను వేలం వేస్తున్న పోలీసులు

కంబదూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

కంబదూరు సెబ్ పోలీస్‌స్టేషన్ పరిధజలో పలు నేరాల్లో పట్టుబడ్డ 15 ద్విచక్ర వాహనాలను మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం బహిరంగ వేళం నిర్వహించినట్లు సెబ్ సిఐ తక్కి బాషా తెలిపారు. ద్విచక్ర వాహనాలను విక్రయించగా ప్రభుత్వానికి 1,91,880 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

47కేసుల మధ్యం ధ్వంసం

కంబదూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

కంబదూరు సెబ్ పోలీస్ స్టేషన్ పరిధజలో ఇప్పటి వరకు పట్టుబడిన 47 కేసుల మద్యాన్ని, ఐడి లిక్కర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరాములుతో కలిసి ధ్వంసం చేసినట్లు సెబ్ సిఐ తక్కి బాసా మంగళవారం మీడియాకు తెలిపారు. పలు కేసుల్లో పట్టుకున్న 1032 లీటర్ల మధ్యాన్ని గ్రామ శివారు ప్రాంతాల్లో పారుపోసినట్లు వెల్లడించారు. అదే విధంగా ఎవరైనా గ్రామాలలో కర్ణాటక మద్యం విక్రయిస్తే సమాచారం ఇవ్వాలనికోరారు.

కర్ణాటక మద్యం ధ్వంసం చేస్తున్న సెబ్ పోలీసులు

టివి-5 కెమెరామెన్ శేఖర్ మృతిని నమ్మలేకపోతున్నా

- శేఖర్ పార్థివ దేహానికి నివాళులు.. కుటుంబ సభ్యులకు ఓదార్పు

- వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

టివి-5 కెమెరామెన్ శేఖర్ మృతిని ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శేఖర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెలే్య తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మంగళవారం ఉదయం శేఖర్ నివాసానికి వెళ్లి అక్కడ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు

కుటుంబాన్ని ఓదార్చుతున్న దృశ్యం

అర్పించారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. శేఖర్ ప్రతి నిత్యం ఏదో ఒక కార్యక్రమంలో కనిపిస్తుండే వారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో అంకిత భావంతో హుందాగా వ్యవహరించేవారన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు లేరంటే చాలా బాధగా ఉందన్నారు. శేఖర్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని దగ్గుపాటి తెలిపారు. టీవీ-5 ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, స్టేట్ పార్టీ మీడియా ప్రతినిధి బివి.వెంకటరాముడు, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతులలక్ష్మి, నరసింహులు, టిడిపి నాయకులు తదితరులు టివి5 శేఖర్‌కి నివాళులు అర్పించారు.

విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

విద్యార్థులతో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 13 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు దేశభక్తి పెంపొందించడానికి వారికి వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. చదువుతో పాటు సాంస్కృతి సమాజసేవ క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల జీవిత చరిత్రను నేటి విద్యార్థులు తెలుసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని ఆమె పేర్కొన్నారు. అలాగే నేటి సమాజంలో విద్యార్థులు సామాజిక మధ్యమాలకు బానిసలుగా మారి దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను మర్చిపోతున్నారన్నారు. కావునా ప్రతి ఒక్క విద్యాసంస్థలో స్వాతంత్ర్య సమరయోధుల గురించి అలాగే స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి విషయాలను విద్యార్థులకు తెలియచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.నందిత, సభ్యులు ఎస్,చాందిని, ఈరమ్మ, ప్రసిల్లా, ఎస్.రాజా, ధోని, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లించిన మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులకు ప్రభుత్వం అందించే ఆరోగ్య బీమా ప్రీమియంను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చెల్లించి తన ఉదారతను చాటుకున్నారు. ఈమేరకు పల్లె రఘునాథ్ రెడ్డి పిఆర్ఓ సంతోష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేస్తూ, నియజోకవర్గంలోని 101మందిప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఒక్కొక్కరికి రూ.1250ల చొప్పున రూ.1,26, 250ల హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంను పల్లె రఘునాథ్ రెడ్డి స్వయంగా చెల్లించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అక్రిడేషన్ కార్డు ఉండి ఇంకా హెల్త్ ఇన్సూరెన్స్ కట్టని పాత్రికేయులు ఉంటే పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ప్రసాద్ నెట్ సెంటర్ నందు ఉచితంగా ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రసాద్ నెట్ సెంటర్ 8074868582 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్ చేసిన ప్రభుత్వ చలానా రశీదుతీసుకొని పుట్టపర్తి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో అక్రిడేషన్‌తో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల నకలు ప్రతులు, కుటుంబ సభ్యుల ఫోటోలు అందించాలన్నారు. 2024 మార్చి నుండి 2025 మార్చి వరకు మాత్రమే ఈ ప్రీమియం వర్తింస్తుందని, 2023 మార్చి నుండి 2024 ఫిబ్రవరి 31లోపు ప్రీమియం కట్టిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. అలాంటి వారు మరోమారు కొత్తగా ప్రీమియం చేసుకోగలరని, లేదంటే నూతన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ పాత్రికేయులకు వర్తించదని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి పాత్రికేయులు కృతజ్ఞతలు తెలియజేశారు.